క్రీడలపై మక్కువ చూపాలి



వెంకటగిరి రూరల్: క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరి రూరల్ : యువతీయువకులు క్రీడలపై మక్కువ చూపాలని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయ కర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆయన గురువారం విశ్వోదయ కళాశాల క్రీడా ప్రాంగణంలో ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ యువతలో క్రీడలపై ఆసక్తి పెంపొందించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్రా పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, ఎంపీడీవో విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఆటల పోటీలు

దొరవారిసత్రం : కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో గురువారం ఆడుదాం ఆంధ్రా పోటీలు ముమ్మరంగా జరిగాయి. క్రికెట్, బ్యాడ్మింటన్ పోటీల్లో పలు జట్ల మధ్య జోరుగా సాగాయి. ఈవోపీఆర్డీ మధు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టారు.

కబడ్డీ విజేత చెంబేడు

పెళ్లకూరు: మండల కేంద్రమైన పెళ్లకూరులో గురువారం రెండో రోజూ ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు నిర్వహించారు. కబడ్డీ పోటీల్లో చెంబేడు జట్టు విజేతగా నిలిచింది. వివిధ ప్రాంతాలకు చెందిన 13 కబడ్డీ జట్లు పాల్గొనగా తాళ్వాయిపాడు, చెంబేడు జట్లు ఫైనల్లో తలపడ్డాయి. చెంబేడు జట్టు విజేతగా నిలిచింది. విజేత జట్టును ఎంపీడీవో సురేష్‌బాబు అభినందనలు తెలిపారు. ఏవో అన్నపూర్ణరావు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సైదాపురంలో ఉల్లాసంగా ఆడుదాం ఆంధ్రా

సైదాపురం: గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను నిర్వహిస్తోందని ఎంపీడీవో వెంకటేశ్వర్లు తెలిపారు. సైదాపురంలో గురువారం రెండో రోజూ ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు ఉల్లాసంగా ఉత్సాహంగా సాగాయి. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మన్నారపు రవికుమార్ కబడ్డీ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో పీడీ కోటేశ్వరరావు, కార్యదర్శి శశిఇంద్రాణి తదితరులు పాల్గొన్నారు.

రాపూరులో..

రాపూరు: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి క్రీడా పోటీలు ఘనంగా జరిగాయి. వాలీబాల్, కబడ్డీ, షటిల్ పోటీల్లో నియోజకవర్గ స్థాయికి మూడు టీమ్‌లు ఎంపికైనట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ భాస్కర్‌రావు, పీడీలు విజయకుమారి, రమేష్ పాల్గొన్నారు.

చిల్లకూరులో..

చిల్లకూరు : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఏపీ గురుకుల పాఠశాల క్రీడా మైదానాల్లో గురువారం నిర్వహించిన ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. క్రికెట్ పోటీల్లో వరగలి, గుమ్మళ్లదిబ్బ, తిక్కవరం, వల్లిపేడు జట్లు తలపడ్డాయి. విజేతలుగా నిలిచిన జట్లు శుక్రవారం జరిగే పోటీల్లో తలపడతాయని వ్యాయామ ఉపాధ్యాయులు తెలిపారు.

గూడూరు రూరల్‌లో..

గూడూరు రూరల్ : గూడూరు రూరల్, పట్టణంలోని పలు క్రీడా మైదానాల్లో గురువారం ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీల్లో క్రికెట్ పోటీలు జరిగాయి. కార్యక్రమంలో ఎంపీడీవో కె.వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ, వ్యాయామ ఉపాధ్యాయులు శివకుమార్, సుబ్రమణ్యం కరీముల్లా, రమేష్, విజయ తదితరులు పాల్గొన్నారు.



సైదాపురం: క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న రవికుమార్, ఎంపీడీవో



గూడూరు రూరల్ : విజేత జట్టును అభినందిస్తున్న అధికారులు





దొరవారిసత్రం కల్లూరు మైదానంలో క్రికెట్‌ఆడుతున్న యువకులు, పెళ్లకూరు: కబడ్డీ విజేత చెంబేడు జట్టు



రాపూరులో కబడ్డీ పోటీల్లో తలపడిన క్రీడాకారులు

క్లుప్తంగా

దీపం కనెక్షన్ల పంపిణీ



దీపం కనెక్షన్లు పంపిణీ చేస్తున్న ఎంపీడీవో రజనీకాంత్

ఓజిలి: మండలంలోని పెదపరియ, భువనగిరి పాలెం గ్రామాల్లో గురువారం ఎంపీడీవో రజనీకాంత్ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. అనంతరం లబ్ధిదారులకు ఉచిత దీపం కనెక్షన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ మోహన్, సర్పంచ్ సుధ, ఉపసర్పంచ్ వెంకటరమణరాజు, గ్యాస్ నిర్వాహకులు సుబ్బారావు యాదవ్, వైద్యాధికారి మాధవ్, పంచాయతీ కార్యదర్శి మస్తానయ్య, దీప పాల్గొన్నారు.

సైదాపురం పీహెచ్‌సీ తనిఖీ



మాట్లాడుతున్న అధికారులు

సైదాపురం : స్థానిక పీహెచ్‌సీని గురువారం ఎంపీడీవో మీసాల వెంకటేశ్వర్లు, తహసీల్దార్ శ్రీనివాసులు తనిఖీ చేశారు. ఆస్పత్రి అభివృద్ధి పనులపై వైద్యాధికారి జనార్ధన్‌రావుతో చర్చించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు సూచించారు.

ఈవీఎంలపై అవగాహన



ఈవీఎంలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

సైదాపురం: మండలంలోని చాగణం, కృష్ణారెడ్డిపల్లి, గులించెర్ల, తోచాం, మర్లపూడి, అనంతమడుగు గ్రామాల్లో గురువారం డిప్యూటీ తహసీల్దార్ అనూరాధ ప్రజలకు ఈవీఎంలపై అవగాహన కల్పించారు. ఈవీఎంల ద్వారా ఓటు ఎలా వేయాలో వివరించారు.

మేత పొరంబోకు భూముల ఆక్రమణపై ఫిర్యాదు



తహసీల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న గ్రామస్తులు

సైదాపురం: తమ గ్రామంలో ఉన్న మేత పొరంబోకు భూములను ఆక్రమించుకుంటున్నారని స్థానికులు గురువారం తహసీల్దార్ శ్రీనివాసులుకు ఫిర్యాదు చేశారు. ఉన్న కొద్దిపాటి భూమిని కూడా భూస్వాములు ఆక్రమించుకోవడంతో పశువులు మేతకు ఇబ్బంది పడుతున్నట్టు తెలిపారు. చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

చురుగ్గా అభివృద్ధి పనులు



భూమిపూజ చేస్తున్న నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి

కోట : మేజర్ పంచాయతీ కోటలో అభివృద్ధి పనులు చురుగ్గా జరుగుతున్నట్టు వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆయన గురువారం ఎస్‌సీఆర్ నగర్‌లో రూ.10 లక్షలతో సీసీరోడ్డు, మురుగు కాలువ పనులకు భూమి పూజ చేశారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చామన్నారు. నాయకులు శివకుమార్, యస్థానీ, రఘురామిరెడ్డి, అరుణమ్మ పాల్గొన్నారు.


విద్యార్థుల ప్రతిభ



బహుమతులు అందుకుంటున్న విద్యార్థిని

సూళ్లూరుపేట రూరల్ : తిరుపతిలో జరిగిన జాన్ భగీదరి కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బయోగ్రఫీపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఇందులో సూళ్లూరుపేట బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు హిమహాసని, ఎన్.యశస్విని మొదటి స్థానంలో నిలిచారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సీఐ, ఎస్‌ఐ

చిల్లకూరు : సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో గూడూరు రూరల్ సీఐ వేణుగోపాల్‌రెడ్డి, చిల్లకూరు ఎస్‌ఐ అంజిరెడ్డి తీర ప్రాంతంలోని పలు గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. మౌలిక వసతులు, కేంద్రానికి ఎంత దూరం వరకు 144వ సెక్షన్ అమలు చేయవచ్చు తదితర విషయాలపై చర్చించారు. సీఐ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో ప్రస్తుత పరిస్థితిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేస్తామన్నారు.

ఆదరించండి సేవకుడిగా పనిచేస్తా



సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను పంపిణీ చేస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, సర్వజ్ఞకుమార యాచేంద్ర

వెంకటగిరి (సైదాపురం) : వచ్చే ఎన్నికల్లో తనను ఆదరించి అవకాశం ఇస్తే ఇంటి మనిషిలా సేవలు చేస్తానని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆయన గురువారం వెంకటగిరి 13వ వార్డులో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కులం, మతం, ప్రాంతం తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని తెలిపారు. పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకునేందుకు అమ్మ ఒడి, జగనన్నతోడు, వసతి దీవెన వంటి పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. నాడు–నేడు కింద పాఠశాలలను అభివృద్ధి చేశారని, కార్పొరేట్ దీటుగా విద్యాబోధన అందిస్తున్నారని వివరించారు. పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఆరోగ్యశ్రీని రూ.25 లక్షల వరకు పెంచారని గుర్తు చేశారు. 2024 ఎన్నికల్లో గతంలో తమ తల్లిదండ్రులు నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి, రాజ్యలక్ష్మిని ఆదరించినట్లు తనను ఆదరించాలని అభ్యర్థించారు. వెంకటగిరి రాజా కుటుంబ సభ్యులు సర్వజ్ఞకుమార యాచేంద్ర మాట్లాడుతూ నేదురుమల్లి కుటుంబంతోనే గతంలో వెంకటగిరిలో ఎన్నో శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. ప్రస్తుతం అదే తరహాలో నేదురుమల్లి వారసుడుగా రామ్‌కుమార్‌రెడ్డి ప్రజల ముంగిటకు వస్తున్నారని, ఆదరించాలని సూచించారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, పూజారి లక్ష్మి, కౌన్సిలర్లు ధనియాల రాధ, ఆరి శంకరయ్య, ఆటంబాకం శ్రీనివాసులు, కందాటి కళ్యాణి, వహిద, ప్రముఖ వైద్యులు కళాధర్, బద్రినవీన్, న్యాయవాది ఎల్ కోటేశ్వరరావు, జయప్రకాష్‌శెట్టి, నేతలు అర్జునగారి మురళి, రొంటాల చిన్నా, సిహెచ్ మురళి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు 13వ వార్డులో గడప గడపకూ మన ప్రభుత్వం

వెంకటగిరి రూరల్ : వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయ కర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి శుక్రవారం 13వ వార్డులో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు నేదురుమల్లి కార్యాలయ సిబ్బంది తెలిపారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

బీఆర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు రండి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

గూడూరు రూరల్ : విజయవాడలోని స్మృతి వనంలో ఏర్పాటు చేసిన 125 అడుగుల బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని హంను సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించనున్నారని ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు తెలిపారు. ఆయన గురువారం తన నివాసంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ నాయకులతో కలిసి విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమంపై సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక న్యాయ మహాశిల్పం ఆవిష్కరణ కార్యక్రమానికి గూడూరు నియోజకవర్గంలోని మండలాలు, పట్టణ ప్రాంతాల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఆరు సచివాలయాలకు ఒక బస్సును ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. చిల్లకూరు జెడ్పీటీసీ మన్నెం శీనయ్య, డీవీఎంసీ సభ్యులు రమణయ్య, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు నరసయ్య, జేసీఎస్ కన్వీనర్ రాఘవరెడ్డి, బీసీ నాయకులు వంకా రమణయ్య, ఎస్సీ నాయకులు దయాకర్, గోపి, శ్రీనివాసులు, భాస్కర్, రత్నయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజా కోటలో నేదురుమల్లి



రాంప్రసాద్‌యాచేంద్రతో మాట్లాడుతున్న నేదురుమల్లి

సైదాపురం : వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి గురువారం వెంకటగిరిలోని రాజా కోటకు చేరుకున్నారు. మాజీ ఎమ్మెల్యే, ఎస్‌వీబీసీ చైర్మన్ సాయికృష్ణయాచేంద్ర, రాంప్రసాద్ యాచేంద్రను మర్యాదపూర్వకంగా కలిశారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వారికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

బెటాలియన్‌ను సందర్శించిన అడిషనల్ డీజీపీ



సిబ్బంది క్వార్టర్స్‌ను పరిశీలిస్తున్న బెటాలియన్స్ అడిషనల్ డీజీపీ అటల్‌సింగ్

వెంకటగిరిరూరల్: మండలంలోని వల్లివేడు సమీపంలో ఉన్న 9వ బెటాలియన్‌ను ఏపీఎస్పీ బెటాలియన్ అడిషనల్ డీజీపీ అటల్ సింగ్ గురువారం సందర్శించారు. బెటాలియన్‌లోని క్యాంటీన్, టైలరింగ్, ప్రొవిజనల్ స్టోర్, హాస్పిటల్, సిబ్బంది క్వార్టర్లను పరిశీలించారు. బెటాలియన్‌లో జరుగుతున్న మౌలిక సదుపాయాలను తెలుసుకుని కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. బెటాలియన్‌కు విచ్చేసి బెటాలియన్ అడిషనల్ డీజీపీకి కమాండెంట్ పి ప్రకాష్ ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ అరుణ్‌బోస్, అసిస్టెంట్ కమాండెంట్ ఎంఎల్ మనోహర్, ఆనంద్‌కన్నా, ఏఓ చంద్రమౌళి, డాక్టర్ శేషమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో రైతు మృతి

నాయుడుపేటటౌన్: మండలంలోని చిగురుపాడు సమీపంలో పొలాలకు వేసిన విద్యుత్ కంచె తగిలి, అదే ప్రాంతానికి చెందిన రైతు మేరిగ చెంచయ్య(50) మృత్యువాత పడ్డాడు. ఈ సంఘటన గురువారం చోటు చేసుకుంది. అర్బన్ సీఐ నరసింహరావు కథనం మేరకు.. చెంచయ్య అనే రైతు చిగురుపాడు సమీపంలో కొంత పొలాన్ని లీజుకు తీసుకుని పంట సాగు చేస్తున్నాడు.అతని పొలం పక్కనే ఉన్న మరికొంత పొలాన్ని అదే గ్రామానికి చెందిన రవి అనే రైతు సాగు చేసుకుంటున్నాడు. రవి పొలంలో పంటను కొద్ది రోజులుగా అడవి పందులు ధ్వంసం చేస్తుండడంతో అతడు తన పొలానికి విద్యుత్ కంచెను వేసుకుని, అడవి పందులు రాకుండా చర్యలు తీసుకున్నాడు. ఈ క్రమంలో గురువారం సాయంత్రం చెంచయ్య తన పొలానికి వెళ్లాడు. ఆ సమయంలో రవి పొలానికి వేసిన విద్యుత్ కంచె గురించి తెలియని చెంచయ్య కంచెను దాటేందుకు ప్రయత్నించాడు. దీంతో విద్యుత్ షాక్‌కు గురై, అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న సీఐతోపాటు ఎస్‌ఐ రఘునాథ్ సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదం తీరును పరిశీలించారు. చెంచయ్య మృతదేహాన్ని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

కళాశాలకు కుర్చీల వితరణ



పెళ్లకూరు: నాయుడుపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు గురువారం ఇండియన్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ ఎస్‌వీ ప్రసాద్ కుర్చీలు వితరణ చేశారు. వారికి ప్రిన్సిపాల్ కల్లూరు గురవయ్య కృతజ్ఞతలు తెలిపారు. అసిస్టెంట్ మేనేజర్ ఆశిష్‌కుమార్, హేమంత్‌కుమార్, వంశీకృష్ణారెడ్డి, శంకర్‌కుమార్, ప్రవీణ్‌కుమార్, మునికుమార్ పాల్గొన్నారు.

బాగుపడిన పేర్నాడు రోడ్డు



మట్టితో మరమ్మతులు చేసిన పేర్నాడు రోడ్డు

సూళ్లూరుపేట రూరల్ : మండలంలోని అటకానితిప్ప నుంచి పేర్నాడు వెళ్లే రోడ్డుకు మరమ్మతులు పూర్తి చేశారు. ఈ ప్రాంతంలో కొన్ని సంవత్సరాల నుంచి పులికాట్‌లోని వలస పక్షుల కారణంగా రోడ్డు నిర్మాణానికి అటవీ శాఖ అడ్డు చెప్పింది. చిన్నపాటి మరమ్మతులు చేసేందుకు కూడా వీలు లేకుడా పోయింది. దీంతో రోడ్డు గుంతలమయం కావడంతో 27 గ్రామాల ప్రజలకు ఇబ్బందులు తప్పేవి కావు. ఇటీవల మిచాంగ్ తుపాను ప్రభావంతో భారీ వర్షాలు కురవడంతో రోడ్డు పరిస్థితి మరీ అధ్వానంగా ఏర్పడింది. ఆర్టీసీ బస్సు సర్వీసును కూడా నిలిపివేడంతో ప్రజల పరిస్థితి వర్ణనాతీతం. ఈ విషయాన్ని స్థానిక ఎంపీటీసీ, సర్పంచులు ఇటీవల జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ అల్లూరు అనీల్ కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే అధికారులతో సమీక్షించి సమస్యను ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యకు తెలిపారు. ఎమ్మెల్యే అధికారులతో సంప్రదించి మట్టి రోడ్డు వేసి పనులు పూర్తి చేశారు. ఆర్టీసీ బస్సులు నడిపేలా చర్యలు తీసుకున్నారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

తాగునీటి సమస్యకు సత్వర పరిష్కారం

చిల్లకూరు : మండలంలోని బూదనం గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో వెంకటసూర్యసాయి తెలిపారు. గ్రామంలోని దళితవాడ సమీపంలో ఉన్న ట్యాంకుకు నీటి సరఫరా లేదు. దీంతో స్థానికులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని ఎంపీడీవోకు వివరించారు. స్పందించిన ఆయన పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులుతో కలసి వాటర్ ట్యాంకును పరిశీలించారు. రెండు రోజుల్లో విద్యుత్ మోటార్‌ను బాగు చేయించి తాగునీటి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ప్రత్యామ్నాయంగా మరో లైన్ నుంచి విడతల వారిగా నీటిని సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

దాడి కేసులో ఒకరి అరెస్టు

చిల్లకూరు : మండలంలోని నాంచారమ్మపేట గ్రామంలో డిసెంబర్ 31వ తేదీ రాత్రి జరిగిన దాడి కేసులో గురువారం ఒకరిని అరెస్టు చేసినట్టు ఎస్‌ఐ అంజిరెడ్డి తెలిపారు. గ్రామానికి చెందిన శనగా మదన్‌కుమార్, దుంపల రవిచంద్ర మధ్య పాత గొడవలు ఉన్నాయి. నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా ఇద్దరు స్నేహితులతో కలిసి ఉన్న సమయంలో వివాదం నెలకొంది. ఈ క్రమంలో మదన్‌కుమార్‌పై రవిచంద్ర దాడి చేశాడు. అతని పరిస్థితి విషమంగా ఉంది. రవిచంద్రను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

ముగ్గురు కోడి పందెం రాయుళ్ల అరెస్టు

కోట: మండలంలోని కర్లపూడి సమీపంలో గురువారం కోడి పందేలు ఆడుతున్న వారిపై పోలీసులు దాడులు చేపట్టారు. ముగ్గురిని అదుపులోకి తీసుకుని రెండు కోళ్లు, రూ.3100 నగదు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్‌ఐ నాగబాబు తెలిపారు.

‘పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతాం’



చెత్త తొలగింపును పర్యవేక్షిస్తున్న దేవసేనమ్మ

గూడూరు రూరల్ : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గూడూరు పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నట్టు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ దేవసేనమ్మ, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు తెలిపారు. వారు గురువారం గూడూరు పట్టణంలో చెత్తను తొలగించే పనిని పర్యవేక్షించారు. దేవసేనమ్మ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు సమ్మె చేస్తుండడంతో పట్టణ ప్రాంతాల్లో చెత్తకుప్పలు పేరుకుపోయాయని తెలిపారు. ప్రభుత్వంతో జరిపిన చర్చలతో కార్మికులు విధుల్లో పాల్గొననున్నట్టు తెలిపారు. రెండు రోజుల్లో చెత్తను తొలగించి ప్రజారోగ్యంను కాపాడేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ కార్మికులు మూడు షిఫ్టుల్లో పనిచేయాలని సూచించారు.



కెనరా బ్యాంక్ Canara Bank | **నెల్లూరు దర్గామిట్ట బ్రాంచ్, నెల్లూరు జిల్లా-524004, ఫోన్: 9440905285.**

స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్, నెల్లూరు దర్గామిట్ట బ్రాంచ్ వారికి ఋణగ్రహీత(లు): M/s కార్తికేయ ఆక్వా ఫీడ్స్, ప్రొప్రయిటర్: శ్రీ వేటూరి గిరి బాబు రెడ్డి వారు తేది. 01-01-2024 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.1,82,75,995.01/- (అక్షరాల ఒక కోటి ఎనభై రెండు లక్షల డెబ్బై ఐదు వేల తొమ్మిది వందల తొంభై ఐదు రూపాయలు మరియు ఒక పైసా) మొత్తమును రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్, నెల్లూరు దర్గామిట్ట బ్రాంచ్ అధీకృత అధికారిచే లాంఛనాత్మక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ఛార్జ్/తనఖా పెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తిని తేది 29-01-2024 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని ప్రజానీకానికి మరియు ముఖ్యంగా పైన తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారులకు ఇందుమూలముగా తెలియజేయటమైనది.

ఇ-వేలం తేది & సమయం: 29-01-2024, ఉ॥ 10.30 గం.లకు

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్ / నెఫ్ట్ / ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్, దర్గామిట్ట బ్రాంచ్ అకౌంట్ నెం: 209272434, IFSC Code: CNRB0013462 వారికి తేది: 25-01-2024, సా॥ 4.00 గం.ల లోపుగా చెల్లించవలెను.

ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:

ఆస్తి నెం-1: రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.2240/2011, తేది. 19-10-2011: నెల్లూరు జిల్లా, కోట మండలం, గూడలి గ్రామం & పోస్ట్, ఆది శంకర టెక్నో స్కూల్ & N.B.K.R ఇంజనీరింగ్ కళాశాల దగ్గర, సర్వే నెం. 247-A, ప్లాట్ నెం:102 & 103, డాక్యుమెంట్ నెం: 2240/2011 ప్రకారం ప్లాట్ నెం:102లో 30.42 అంకణములు, ప్లాట్ నెం.103లో 25 అంకణములు మొత్తం 55.42 అంకణములు లేదా 443.36 చ॥గ॥ ఖాళీ నివాస స్థలం. ప్లాట్ నెం: 102కు హద్దులు: తూర్పు: 25 అ॥ వెడల్పు లే-అవుట్ రోడ్డు, పశ్చిమం: ప్లాట్ నెం.103, ఉత్తరం: 30 అ॥ వెడల్పు లేఅవుట్ రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 103. ప్లాట్ నెం: 103కు హద్దులు: తూర్పు: 25 అ॥ వెడల్పు లేఅవుట్ రోడ్డు, పశ్చిమం: ప్లాట్ నెం 118, ఉత్తరం: ప్లాట్ నెం 102, దక్షిణం: ప్లాట్ నెం 104

రిజర్వు ధర: రూ. 10.10 లక్షలు | ధరావత్తు సొమ్ము: రూ. 1.01 లక్షలు

ఆస్తి నెం-2: రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.2241/2011, తేది. 19-10-2011: నెల్లూరు జిల్లా, కోట మండలం, గూడలి గ్రామం & పోస్ట్, ఆది శంకర టెక్నో స్కూల్ & N.B.K.R ఇంజనీరింగ్ కళాశాల దగ్గర, సర్వే నెం. 247-A, ప్లాట్ నెం: 74 & 75. డాక్యుమెంట్ నెం: 2241/2011 ప్రకారం ప్లాట్ నెం. 74లో 20.83 అంకణములు, ప్లాట్ నెం.75లో 20.83 అంకణములు మొత్తం 41.66 అంకణములు లేదా 333.28 చ॥గ॥ ఖాళీ నివాస స్థలం. ప్లాట్ నెం: 74 హద్దులు: తూర్పు: 25 అ॥ వెడల్పు లేఅవుట్ రోడ్, పశ్చిమం: ప్లాట్ నెం.93, ఉత్తరం: ప్లాట్ నెం.73, దక్షిణం: ప్లాట్ నెం. 75. ప్లాట్ నెం: 75 హద్దులు: తూర్పు: 25 అ॥ వెడల్పు లేఅవుట్ రోడ్, పశ్చిమం : ప్లాట్ నెం 92, ఉత్తరం: ప్లాట్ నెం 74, దక్షిణం: 40 వెడల్పు రోడ్డు.

రిజర్వు ధర: రూ. 8.50 లక్షలు | ధరావత్తు సొమ్ము: రూ. 0.85 లక్షలు

ఆస్తి నెం-3: రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.517/2015, తేది. 27-06-2015: కోట మండలం, కోట గ్రామం & పంచాయితీ, టిటిడి కళ్యాణ మండపం ప్రక్కన, పట్టా నెం.656, డివిజన్ నెం: 1407/1, సబ్ డివిజన్ సర్వే నెం: 1407-1బి, ప్లాట్ నెం.4, డి.నెం. 4/591, రెసిడెన్షియల్ ఇల్లు, డాక్యుమెంట్ నెం: 517/2015 ప్రకారం అవిభాజ్యపు వాటా 4.68 అంకణములు లేదా 37.44 చ॥గ॥ భూమితో దిబ్బల బిల్డర్స్ అపార్ట్‌మెంట్స్, గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం.004. స్థలానికి హద్దులు: తూర్పు: 22 అ॥ వెడల్పు రోడ్డు, పశ్చిమం: టిటిడి కళ్యాణమండపం రహదారులు మరియు కె వరదారామి రెడ్డి యొక్క మిగిలిన స్థలం, ఉత్తరం: టి. రఘురామి రెడ్డి ప్లాట్లు, దక్షిణం: 20 అ॥ వెడల్పు రోడ్డు. ఫ్లాట్ నెం. 004కి హద్దులు: తూర్పు: శూన్యాకాశం, పశ్చిమం: ఓపెన్ వరండా, ఉత్తరం: శూన్యాకాశం, దక్షిణం: ఓపెన్ వరండా.

రిజర్వు ధర: రూ. 29.30 లక్షలు | ధరావత్తు సొమ్ము: రూ. 3.00 లక్షలు

ఆస్తి నెం-4: రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.1222/2015, తేది. 09-12-2015: నెల్లూరు జిల్లా, కోట మండలం, విద్యా నగర్ గ్రామం, విజయకాలనీ, గూడలి మజారా, వార్డ్ నెం.7, అసెస్‌మెంట్ నెం: 1168, సర్వే నెం. 245-4, పట్టా నెం: 84, డి నెం: 6/197, డాక్యుమెంట్ నెం: 1222/2015 ప్రకారం మొత్తం 86 అంకణములు లేదా 688 చ॥గ॥లలోని నివాస ఇల్లు. హద్దులు: తూర్పు: కె వరదారామి రెడ్డి ప్లాట్, పశ్చిమం: టిటిడి కళ్యాణ మండపం రోడ్డు, ఉత్తరం: సిమెంట్ రోడ్డు, దక్షిణం: జి. సుధాకర్ రెడ్డి & జి శారదమ్మల స్థలం.

రిజర్వు ధర: రూ. 80.00 లక్షలు | ధరావత్తు సొమ్ము: రూ. 8.00 లక్షలు

ఆస్తి నెం-5: రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.228/2016, తేది. 09-03-2016: నెల్లూరు జిల్లా, కోట మండలం, గూడలి గ్రామం & పంచాయితీ, ఆది శంకర టెక్నో స్కూల్ & N.B.K.R ఇంజనీరింగ్ కళాశాల దగ్గర, సర్వే నెం. 247-A, డాక్యుమెంట్ నెం: 228/2016 ప్రకారం ప్లాట్ నెం: 66,67,68,99,100 & 101 నందు 126.72 అంకణములు లేదా 1013.76 చ॥గ॥ విస్తీర్ణం గల ఖాళీ నివాస స్థలం. ప్లాట్ నెం: 66,67,68,99,100 & 101లకు హద్దులు: తూర్పు: 25 అ॥ వెడల్పు లేఅవుట్ రోడ్, పశ్చిమం: 25 అ॥ వెడల్పు రోడ్, ఉత్తరం: 30 అ॥ వెడల్పు లేఅవుట్ రోడ్, దక్షిణం: ప్లాట్ నెం. 609 & 98.

రిజర్వు ధర: రూ. 23.10 లక్షలు | ధరావత్తు సొమ్ము: రూ. 2.31 లక్షలు

ఆస్తి నెం-6: రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.227/2016, తేది. 09-03-2016: నెల్లూరు జిల్లా, కోట మండలం, గూడలి గ్రామం & పంచాయితీ, ఆది శంకర టెక్నో స్కూల్ & N.B.K.R ఇంజనీరింగ్ కళాశాల దగ్గర, సర్వే నెం. 247-A, డాక్యుమెంట్ నెం: 227/2016 ప్రకారం ప్లాట్ నెం:61,62,63,64 & 65లో 176.36 అంకణములు లేదా 1410.56 చ॥గజాలు విస్తీర్ణం గల ఖాళీ నివాస స్థలం. ప్లాట్ నెం: 61,62,63,64 & 65లకు హద్దులు: తూర్పు: ప్లాట్ నెంలు 38,39,41 & 42, పశ్చిమం: 25 అ॥వెడల్పు రోడ్, ఉత్తరం: 30 అ॥ వెడల్పు లేఅవుట్ రోడ్, దక్షిణం: ప్లాట్ నెం. 60.

రిజర్వు ధర: రూ. 32.20 లక్షలు | ధరావత్తు సొమ్ము: రూ. 3.22 లక్షలు

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, దర్గామిట్ట బ్రాంచ్ బ్రాంచ్ మేనేజర్ గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 9440905285.

ఇ-వేలం విధానం కొరకు సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ కెన్‌బ్యాంక్ కంప్యూటర్ సర్వీసెస్ లిమిటెడ్, ఫోన్ నెంబర్లు: +91 080 2346 9661, 9444805621, 8553643144. వెబ్ పోర్టల్: "https://indianbankseauction.com"

తేది:03-01-2024, ప్రదేశం: నెల్లూరు | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్